సూర్య
చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా
సోమవారం | 04 డిసెంబర్ 2023 | పేజీలు 8

# ఉమ్మడి జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాలు

- మిచౌంగ్ తుఫాను ప్రభావం - మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం
- ఏర్పేడు మండలంలో పూరిగుడిసె కూలి చిన్నారి మృతి - లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం
- గాంధీ పురంలో ఇళ్లల్లోకి వరద నీరు - లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం మరింత బలపడటంతో మీచౌంగ్ తుఫాను ప్రభావం తిరుపతి జిల్లాలో ఎక్కువగా ఉంది. తుఫాను ప్రభావం వల్ల శనివారం సాయంత్రం తిరుపతి జిల్లాలో జోరుగా వర్షం కురుస్తూనే ఉంది. చిత్తూరు జిల్లాలో కూడా అక్కడక్కడ వర్షాలు కురిశాయి. ఏడత్తర పిల్లని వర్షం కురుస్తుండడంతోఆదివారం తెల్లవారుజామున ఏర్పేడు మండలంలోని చిందేపల్లి గిరిజన తండా కు చెందిన నాలుగేళ్ల బాలుడు ఇంటి గోడకులి మృతి చెందారు. తిరుపతిలోని పలు లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. తిరుపతి రూరల్ మండలంలో గాంధీ పురం పంచాయతీలోని పలు నివాస గృహాల్లోకి వరద నీరు భారీగా వచ్చే చేరింది. అక్కడ ఉన్న వారిని అందరిని పునరావాస కేంద్రాలకు తరలించారు. తిరుపతి జిల్లాలోని 34 మండలాలలో రాత్రి నుండి జోరుగా కురుస్తోంది. దీంతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. జిల్లాలో ఉన్న ప్రాజెక్టులన్ని నిండుకుండల్లా నీటితో నిండిపోయాయి. చాలా వర్క్ చెరువులు నీటితో నిండిపోవడంతో నీటిపారుదల శాఖ అధికారుల సూచనల మేరకు కలుజులను తొలగించి నీటిని బయటకు వదిలారు. జిల్లావ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాలలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ వద్ద 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండి ఎక్కడ ఏ ఇబ్బంది తలెత్తినా వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేసేలా సూచించారు. కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు..జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండడంతో సహాయక చర్యలు చేపట్టేందుకు పలుచోట్ల కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. ఏదైనా విపత్కర పరిస్థితులు ఏర్పడినప్పుడు వెంటనే కంట్రోల్ రూమ్ లకు సమాచారం అందించాలని సూచించారు. శ్రీకాళహస్తి.... 9704161120 సూళ్లూరుపేట. 9490739223 గూడూరు .. 08624 252807 తిరుపతి .. 9491077012 తుఫాను ను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధం.. మిచౌంగ్ తుఫానును ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధం

మిగతా 2 లో

# ధ్యానంతో హృద్రోగ సమస్యలకు చెక్

- ఆహారపు అలవాట్లను మార్పు చేసుకోవాలి
- ఒత్తిడికి దూరంగా ఉండాలి
- భయాన్ని విడనాడాలి
- ప్రముఖ సిమ్స్ కార్డియాలజిస్ట్ వనజాక్షమ్మ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** నేటి సమాజంలో హృ ద్రోగ సమస్యలతో చిన్నపిల్లలు మొదలు వృద్ధుల దాకా కొట్టుమిట్టాడుతున్నారు. చిన్న సమస్యను పెద్ద సమస్య అనుకొని అదుర్దాగా భావించి పెద్దపెద్ద ప్రమాదాలకు గురవుతున్నారు. దీనికి తోడు జీవనశైలిలో మార్పులు లేకపోవడంతో ఆహారపు అలవాట్లను మార్చుకోకపోవడంతో ప్రతి ఒక్కరూ గుండె సమస్యలతో బాధపడుతూ ఇక జీవించలేము అని మదనపడుతూ కృంగిపోతున్నారు. దీనికి పరిష్కార మార్గంగా ప్రముఖ స్విమ్స్ కార్డియాలజిస్ట్ వనజాక్షమ్మ ధ్యానంతో సమస్యను అధికమించవచ్చునని సూచించారు. ప్రతి ఒక్కరూ ధ్యానం చేసి మనోధైర్యాన్ని

మిగతా 2 లో

# జిల్లా వ్యాప్తంగా పోలీసుల అలెర్ట్

- తుఫాన్ నేపథ్యంలో పటిష్ట చర్యలు
- రంగంలోకి పోలీస్ ప్రత్యేక బృందాలు, ఎన్డిఆర్ఎఫ్ బలగాలు
- జలపాతం, తీర్థాలు, డ్యామ్ ల వద్ద పోలీస్ పికెట్స్
- అధికారులతో సమన్వయం తప్పనిసరి: ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** మిచౌంగ్ తుఫాను కారణంగా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర రూపం దాల్చడంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ ఇచ్చిన నివేదిక ప్రకారం తిరుపతి జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని వాగులు, వంకలు, చెరువులు, జలపాతాల, డ్యాములు వద్ద సంబంధిత పోలీసు అధికారులు బందోబస్తు నిర్వహిస్తూ ప్రజలకు రక్షణగా నిలవాలని ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి సూచించారు. తుఫాను ప్రభావంతో వర్షంతో పాటు ఈదురుగాలులు

మిగతా 2 లో





జిల్లాలో వివిధ నదీ ప్రవహిక ప్రాంతాల్లో పోలీసులు సహాయక చర్యలు

## తుఫాన్ కు గోడ కూలి

# బాలుని మృతి

### పరామర్శించిన ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ

**ఏర్పేడు మేజర్ న్యూస్:** మండలంలోని చిందేపల్లి ఎస్టీ గ్రామంలో భారీ వర్షాలకు ఈరోజు ఉదయం గోడ కూలి 4 సంవత్సరాల యశ్వంత్ మృతి చెందాడు. ప్రగతి డైరెక్టర్ కెవి రమణ గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రెండు వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ వర్షాలు ఎక్కువగా ఉన్న కారణంగా ప్రజలందరూ సురక్షితమైన స్థలంలో ఉండవలెనని కోరారు. ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన షెల్టర్ నందు బస చేసిన వారికి ప్రభుత్వం వారు భోజన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గృహాలు దెబ్బతిన్న వారికి ప్రభుత్వం ద్వారా పక్కా గృహాలు నిర్మించాలని, ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డులు లేని వారికి వాటిని అందించుటకు చర్యలు చేపట్ట వలనని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి సిబ్బంది వీఆర్వో, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## తుఫాన్ నేపథ్యంలో ఈనెల 3 నుండి 3 రోజులు

# జిల్లా వాసులు అప్రమత్తంగా వుండాలి

- సోమవారం అన్ని కళాశాలలకు మరియు పాఠశాలలు సెలవు ప్రకటించాలి
- స్పందన కార్యక్రమం రద్దు: జిల్లా కలెక్టర్



**పాకాల, మేజర్‌న్యూస్:** జిల్లా ప్రజలు అవసరమైతే తప్ప ఈ నెల తేది 3 ఆదివారం నుండి మూడు రోజులపాటు తుఫాన్ ప్రభావం నేపథ్యంలో బయట వెళ్ళరాదని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే సోమవారం పాఠశాలలకు, కళాశాలలకు సెలవు ప్రకటించడం జరిగిందని, జిల్లా కలెక్టరేట్లో జరిగే స్పందన కార్యక్రమం ఉండదని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. ప్రజలు తప్పనిసరి ప్రభుత్వం ఇచ్చే సూచనలు ఎప్పటికప్పుడు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలి

### అధికారులు అందుబాటులో ఉండి లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి : ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్** జిల్లాకు తుఫాను ప్రభావం అధికంగా ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికతో అధికారులు అప్రమత్తం కావాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి సూచించారు. డిసెంబర్ 5వ తేదీ వరకు అత్యధిక వర్ష పాతం నమోదయ్యే అవకాశం ఉండటం, 50 నుంచి 75 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన ఒక ప్రకటనలో సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించి క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేసి ప్రతి క్షణం ఎంతో బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. తిరుపతి రూరల్ మండలం పరిధిలో వర్షపాతం అధికంగా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున పాత భవనాలలో నివశించే వారు బయటకు వచ్చి బస చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ తుఫాన్ తీవ్రత పట్ల అవగాహన కలిగియుండి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని, ముఖ్యంగా డిసెంబర్ 4, 5 తేదీలలో పిల్లలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల తల్లులు, వయో వృద్ధులు ఇల్లు విడిచి బయటకు రావద్దన్నారు. రెవెన్యూ శాఖ అధికారులు సిబ్బంది గ్రామ సచివాలయం వద్ద అందరికీ అందుబాటులో ఉండాలన్నారు. అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసి ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా ఆదుకునే విధంగా వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు సిద్ధంగా ఉండాలని కోరారు.

# ఉమ్మడి జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాలు

చేసినట్టు జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. సచివాలయ, గ్రామ, మండల, మునిసిపల్ స్థాయిలోని అధికారులందరూ పనిచేసే చోటే అందుబాటులో ఉండాలి జిల్లా యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలి, నిర్లక్ష్యం తగదు ప్రజలందరూ అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు... ఇళ్లల్లోనే సురక్షితంగా ఉండండి. పాత మట్టి మిద్దెలు, పూరి గుడిసెల లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలింపుకు చర్యలు కొనసాగుతున్నాయి. పది రోజుల్లో ప్రసవం కానున్న గర్భిణులను ముందుగానే ఆసుపత్రులకు తరలించడం కొరకు చర్యలు చేపట్టాం. ఎక్కడైనా ఇళ్లలోకి నీరు ప్రవేశిస్తే ఆ కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించంచేలా ఏర్పాటు చేశారు.

**నేడు పాఠశాలలకు, కళాశాలలకు సెలవు..**

మిచౌంగ్ తుఫాను ప్రభావం ఎక్కువగా ఉండటంతో తిరుపతి జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు కళాశాలలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

**బురద మయంగా మారిన గ్రామీణ ప్రాంతాల రోడ్లు...**

ఉమ్మడి జిల్లాలో వర్షాల కారణంగా చాలా వరకు గ్రామీణ ప్రాంత రోడ్లో అన్ని బురదమయంగా మారాయి. దీంతో ద్విచక్ర వాహనాలలో పాదాచార్యులు వెళ్లాలంటే భయంతో గురవుతున్నారు.

## మొదటి పేజీ తరువాయి

**గాంధీ పురంలో ఇళ్లల్లోకి చేరిన వరద నీరు..**

తిరుపతి రూరల్ మండలం గాంధీ పురం పంచాయతీలోని పలు నివాస గృహాల్లోకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో అక్కడ ఉన్న ప్రజలందరినీ పునరావేశ కేంద్రాలకు సర్పంచ్ మన్నూరు శివ నేతృత్వంలో వార్డు మెంబర్ మాధవి మోహన్ ఇతర వార్డు సభ్యులు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. సర్పంచ్ మన్నూరు శివ విషయాన్ని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి సమాచారం అందించారు. వెంటనే చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గాంధీ పురం లోని పలు నీట మునిగిన ఇళ్లను పరిశీలించి ఏదైనా నష్టపరిహారం జరిగింటే వెంటనే వారికి నష్టపరిహారం అందించేలా చూడాలని మండల అధికారులను ఆదేశించారు.

## ధ్యానంతో హృద్రోగ సమస్యలకు చెక్

కోల్పోకుండా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ధ్యానం పట్ల ఆసక్తిని పెంచుకొని రోజువారి కార్యక్రమంలో భాగము చేసుకోవాలని ఆమె కోరారు. ధ్యానం కారణంగా మనిషి ఒత్తిడిని జయించవచ్చునని తద్వారా గుండె పదిలంగా ఉంటుందని సూచించారు. మానవుడు భయాన్ని జయించినప్పుడే ఆరోగ్యంగా ఉంటాడని వివరించారు. మారిన పరిస్థితుల్లో యువకుల నుండి వృద్ధుల దాకా ఏదో రకమైన గుండె సమస్యలతో మదనపడుతూ కృంగిపోతున్నారని, దీనికంతటికి ధ్యానం తోనే సరైన పరిష్కారం లభిస్తుందని సూచించారు. సమస్య చిన్నదైనప్పటికీ దానిని రోగికి భయపెట్టే సమస్యగా చేయరాదని వారికి భయాన్ని తొలగించే విధంగా చూడాలన్నారు. ఆహారపు అలవాట్లను మార్చుకొని ప్రతి ఒక్కరూ ఇంటి భోజనానికి పరిమితం కావాలని కోరారు. చిరుధాన్యాల పట్ల ఆసక్తిని పెంచుకొని ఆహారపు అలవాట్లలో భాగం చేసుకోవాలని ఆమె కోరారు. పాలిష్ బియ్యం పట్ల ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమాతాయని, చిరుధాన్యాలు పట్ల ఆసక్తిని పెంచుకొని, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు లాంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వీటిని రోజువారి కార్యక్రమంలో భాగం చేసుకుంటే హృదయం పదిలంగా ఉంటుందని, గుండె సమస్యలను అధిగమించవచ్చునని వివరించారు. భయాన్ని వీడినప్పుడే వ్యాధి నయమవుతుందని సూచించారు. ప్రతి ఒక్కరూ ధ్యానం పట్ల మక్కువను ప్రదర్శించి మానసిక రుగ్మతులను తొలగించుకోవాలని తెలియజేశారు.

## జిల్లా వ్యాప్తంగా పోలీసుల అలెర్ట్

వస్తున్న నేపథ్యంలో ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా అధికారులు తీసుకున్న నిర్ణయాలకు పోలీసు నుండి తగిన సహాయ సహకారాలు అందించడానికి సిబ్బంది తప్పనిసరిగా అందుబాటులో ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ 24కి7 ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే క్రమంలో అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. పాత భవనాల వద్ద కూడా పోలీసు నిఘా ఉండాలన్నారు. అత్యవసర సహాయం కోసం ప్రజలు 100, 80999 99977 నెంబర్లకు సమాచారం అందిస్తే వెంటనే సంబంధిత పోలీసు సిబ్బంది సహాయం అందించడానికి అందుబాటులోకి వస్తారన్నారు.

## నిరుపేద కుటుంబంపై దాతృత్వం



**తొట్టంబేడు మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా ఇంటింటికీ ప్రచారంలో భాగంగా తొట్టంబేడు మండలం, ఇలగనూరు హరిజనవాడలో పర్యటించినప్పుడు కోటమ్మ ,రవనయ్య అనే ఒక నిరుపేద కుటుంబం కనీసం ఇల్లు కూడా లేక రోజు గడవడం ఇబ్బంది అని తెలపడం జరిగింది. వినుత ఆదేశాల మేరకు మండల ప్రధాన కార్యదర్శి పేట చంద్ర శేఖర్, జనసేన నాయకులు ఈరోజు ఒక నెలకి సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం ఆ నిరుపేద కుటుంబానికి వితరణ చెయ్యడం జరిగింది. జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే పక్క ఇల్లు నిర్మిస్తామని బరోసా కల్పించడం జరిగింది. జోరు వానలో కూడా ఆ గ్రామానికి వెళ్లి కోటమ్మ కుటుంబాన్ని ఆదుకున్న జనసేన నాయకులకు ఆ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి పేట చంద్ర శేఖర్ ,నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, పట్టణ ఉపాధ్యక్షులు తోట గణేష్, ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, నాయకులు గురవయ్య, జ్యోతి రామ్,హేమంత్ , దినేష్, రాజేష్, సురేష్, జనసైనికులు గురుస్వామి ,భాను , నరేంద్ర , మదు తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ నిరుపేద కుటుంబానికి సరుకులు పంపిణీ చేస్తున్న జనసేన పార్టీ నాయకులు

## తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం పట్ల చిత్తూరు జిల్లా కేంద్రంలో సంబరాలు

- తెలంగాణా ప్రజలకు కృతజ్ఞతలు
- టి.పి సీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి ప్రత్యేక అభినందనలు
- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రేవంత్ రెడ్డి మిత్ర మండలి అధ్యక్షులు బి.దొరస్వామి



**చిత్తూరు, ప్రతినిధి (మేజర్ న్యూస్)** తెలంగాణా రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసంబ్లీ ఎన్నికల ఓట్లను ఆదివారం లెక్కించగా కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధించడం చేత రేవంత్ రెడ్డి మిత్ర మండలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బి.దొరస్వామి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా కేంద్రంలో పి సి అర్ కూడలి వద్ద భారీగా కౌట్ ట్లు,ఏర్పాటు చేసి,బాణా సంచనాలు పేల్చి ,రేవంత్ రెడ్డి మిత్రమండలి మధ్య భారీ కేక్ ను కట్ చేసిపంచి ఘనంగా విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు ఈసందర్భంగా ఆయన తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయానికి సహకరించిన సీనియర్ నేతలు కు,ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా టి పి సి సి అధ్యక్షులు, ముఖ్యమంత్రి అభ్యర్థి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. రేవంత్ రెడ్డి తెలంగాణా రాష్ట్రంలో ప్రజలకు చేసిన సేవలను గుర్తించి ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీ తగిన బుద్ధి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి విజయం సాధించడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణా రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీ తో ఘన విజయం సాధించిన తెలంగాణా రాష్ట్ర టి.పి.సి సి అధ్యక్షులు రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ఎస్సి,ఎస్టీ బి సి ,మైనార్టీ ఆశాజ్యోతి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, సోనిగాంధీ, ప్రియాంక గాంధీ అధినేత రాహుల్ గాంధీ, లు ఆదేశాలు మేరకు ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణా రాష్ట్ర టి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా అమలు చేస్తారని ధీమా వ్యక్తంచేశారు.

## తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు పై కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు



**శాంతిపురం మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజార్టీతో గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నది. ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపులో 64 అసెంబ్లీ స్థానాలు గెలుపొందడంపై కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యులు కేశవరాజు మురుగేష్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశవరాజు మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం ఎలాగా తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడనున్నదని రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయనున్నారని తెలిపారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

**పలమనేరు. మేజర్ న్యూస్**

పలమనేరు మండలములోని స్థానిక మండల విద్యా కార్యాలయములోనే భవిత కేంద్రమునందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని మండల విద్యాశాఖధికారులు లీలా రాణి,బాలసుబ్రమణ్యం మరియు ఐ ఇ ఆర్ పి లు,సి ఆర్ పి లు పేరెంట్స్ దివ్యాంగ పిల్లలు ఘనంగా దివ్యాంగుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జాయినింగ్ ది డాట్స్ అఫ్ ధనంజయ్ సహకారంతో జరోదా కంపెనీ వారు , పలమనేరు భవిత కేంద్రములోని పిల్లలకోసం రెండు లక్షల డెబై వేల రూపాయలు విలువ చేసే ఊయలలు, వీల్ చేర్స్, టేబుల్ టెన్నిస్ విరాళంగా ఇచ్చారు.ఐ ఆర్ పి మంగేశ్వరి దివ్యాంగ దినోత్సవ సందర్భంగా 20 మంది పిల్లలకు పది వేల రూపాయలు విలువ చేసే బట్టలు పిల్లలకు అందజేసారు.ఈ కార్యక్రమంలో పిల్లలను సక్రమంగా భవిత కేంద్రానికి పంపాలని భవిత కేంద్రంలో జరిగే సేవలను సద్విని యోగం చేసుకోవాలని తెలియచేసారు.

## భారీ వర్షాలకు కుప్పకూలిన భవనం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



నగర పరిధిలోని ఓ భవనం కుప్పకూలిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే.. స్థానిక చిన్న బజార్ వీధిలో మధుబాల స్టూడియో నడుపుతూ ఫోటోగ్రాఫర్ జీవనం సాగిస్తున్నారు. శనివారం నుంచి ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షానికి పాత భవనం పై కప్పు ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. దీంతో స్టూడియోలోని కంప్యూటర్, ప్రింటింగ్ పరికరాలు, కెమెరాలు పూర్తిగా ధ్వంశమయ్యాయి. విషయం తెలుసుకున్న ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ రాజ్ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. సందర్భంగా మోహన్ రాజు మాట్లాడుతూ స్టూడియో ని నమ్ముకుని జీవిస్తున్న ఫోటోగ్రాఫర్ కి ఆర్థిక సాయం అందించాలని, ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు. ఈ సంఘటనపై ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, ఫోటోగ్రాఫర్ కుటుంబానికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం

**బంగారుపాలెం , మేజర్ న్యూస్**

బంగారుపాలెం మండల కేంద్రంలోని కిరమంద సచివాల పరిధిలో సోమవారం కీరమంద సచివాలయంలో డిస్ ప్లే బోర్డు ఆవిష్కరణ కార్యక్రమము సాయంత్రం 3 మరియు 5 గంటల మధ్యన వైఎస్ఆర్ పార్టీ జెండా ఆవిష్కరణ జరుగుతుంది. కావున ఈ కార్యక్రమానికి ఎంపీటీసీలు, సర్పంచులు మరియు వైఎస్ఆర్పిపి సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు మరియు వైఎస్ఆర్పిపి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు వాలంటీర్స్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ కు జగన్ అన్న ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహాల మండల చైర్మన్ మండల కన్వీనర్ రామచంద్ర రెడ్డి కోరారు

## ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగితే వారిపై కఠిన చర్యలు తప్పవు

**- నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ థామస్**

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** ఓటర్ల జాబితాలో అక్రమాలు దొంగ ఓట్లు బూతు లెవల్ అధికారులు నమో చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ థామస్ అన్నారు. కార్వేటినగరం పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల 88 , 89 , 90 , 91 బూతులను ఆయన ఓటర్ల జాబితాను పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితా విషయంలో అవకతవకలు లేకుండా చిత్తశుద్ధితో పనిచేయాలని తెలిపారు. మండలంలో ఉన్న బూతు స్థాయి కార్యకర్తలు ప్రతిరోజు వెళ్లి పోలింగ్ బూత్‌లో ఉన్న ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఓటరు జాబితాలో అక్రమాలు జరిగి ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు నమోదు చేసినట్లయితే వారిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు, ఆన్లైన్లో నమోదు చేయడం లో కేసు కూడా వేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర నాయకులతో కూడా దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది అన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ పర్వేజ్, రాష్ట్ర రైతు కార్యదర్శి జనార్దన్ రాజు, జిల్లా జిల్లా అధ్యక్షులు నాగేశ్వర రాజు, హేమంత్ రెడ్డి, తిరుమల నాథ్, రవి యాదవ్, పర్వేజ్, గురువర్మ, జగన్నాథం, లక్ష్మణ్ రాజు, నిధి దస్తగిరి మురళి కృష్ణంరాజు త్యాగరాజు సోమశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెనుమూరులో కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు



పెనుమూరు బస్టాండ్ కోడలి వద్ద సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీతో గెలుపొందడంతో పెనుమూరు మండల బస్టాండ్ కూడలిలో పీసీసీ కో ఆషన్ మెంబెర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు బుల్లెట్ రవి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం భారీ ఎత్తున టపాకాయలు పేలిస్తే విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ ,పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిగారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రము లో నేషనల్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో అఖండ మెజార్టీతో ఘనవిజయం సాధించి అధికారంలోకి రావడం దేశ కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలు అనందం తో వున్నారు అని అన్నారు. ఈ సంబరాలులో పెనుమూరు మండలం కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహులు నాయుడు, నాయకులు డి ఆర్ మూర్తి, సాతాంబాకం రెడ్డిప్ప, భూపాల్, గొల్లపల్లి వెంకటేష్, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయం ముందే ఊహించినదే..

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** తెలంగాణ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ విజయ కేతనం ఎగరవేయడం ఆనందాకమని ఈ విజయం ముందే ఊహించినదే అని కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకులు సిద్దయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూఆంధ్రప్రదేశ్లో జరగబోవు 2024 ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే జెండా పాతుతామని అన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రజలు, దేశ ప్రజలు అందరూ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిందని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో గెలుపొందిన కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మిచౌంగ్ తుపాన్ తిరుపతిలో ప్రభావం

- జోరు వర్షంతో రోడ్లు, కాలువలు జలమయం - వర్ష సమస్యలను పర్యవేక్షిస్తున్న డిప్యూటీ మేయర్
- నగరంలోని ముంపు ప్రాంతాలలో పర్యటిస్తూ కమిషనర్ సూచనలు
- వర్షంలో సైతం పనులు చేపడుతున్న మున్సిపల్, అధికారులు, సిబ్బంది





**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** మిచౌంగ్ తుఫాన్‌తో తిరుపతి నగరంలో జోరు వర్షం కురుస్తుంది. శనివారం మధ్యాహ్నం నుంచి ఆదివారం అంతా వర్షం జోరు అందుకోవడంతో నగరంలోని లోతట్టు ప్రాంతాలు, రోడ్లు కాలువలు వర్షం నిరుతో నిండిపోయాయి. ఎడతెరపు లేని వర్షం కారణంగా నగరంలోని ప్రజలు, వాహనదారులు, తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తుఫాను హెచ్చరికలతో జిల్లా కలెక్టర్, మున్సిపల్ అధికారులు ముందస్తుగా తుఫాను హెచ్చరికలను చేపట్టడంతో పాటు సమస్యల పరిష్కారానికి ముందస్తుగా హెల్ప్ లైన్లు ఏర్పాటు చేసి సిబ్బందిని అప్రమత్తం చేశారు. వర్షం కారణంగా నగరంలోని లోతట్టు ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులతో పాటు వర్షపు సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నగరంలో అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి అధికారులకు సూచనలు చేశారు. లోతట్టు ప్రాంతాల్లో సైతం ఎప్పటికప్పుడు కార్పొరేషన్ సిబ్బందితో వర్షం సమస్యలను పరిష్కరించడంతోపాటు ప్రజలకు తగిన సూచనలతో అప్రమత్తం చేయడం కనిపించింది. మూడు రోజులు పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నగర పరిధిలోని తుఫాన్ సహాయక చర్యల్లో భాగంగా పరాంతకాదేవి మార్గంలోని గొల్లవాని గుంట, ఆర్ ఆర్ నగర్, పోస్టల్ కాలనీ వద్ద రోడ్డు పైకి వస్తున్న నీరు, డ్రైనేజీ కాలువలను అధికారులతో కలసి పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో వుండి డ్రైనేజీ, రోడ్లపైకి, ఇళ్ల మధ్యలోకి వస్తున్న నీటిని నిల్వకాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డి ఈ మహేష్ శానిటేషన్ సెక్రటరీ, సిబ్బంది వున్నారు.

**ప్రజలకు ఇబ్బంది లేకుండా సహాయక చర్యలు**

సమస్రాత్మకమైన ముంపు ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులు ఆదేశించారు. తుఫాను కారణంగా నగరంలో ఏకధాటిగా కురుస్తున్న వర్షాల పరిస్థితులతో ఆదివారం కమిషనర్ హరిత కోరమేనుగుంట, కరకంబాడి రోడ్డు, బస్టాండు, లక్ష్మీపురం తదితర ప్రాంతాల్లో స్వయంగా పర్యటించి అధికారులకు సూచనలు చేస్తూ అప్రమత్తం ఉండాలన్నారు. మరికొన్ని ప్రాంతాల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్, శానిటేషన్ సిబ్బందితో వైర్లెస్ సెట్ ద్వారా పలు సూచనలు చేస్తూ వర్షపు నీరు సక్రమంగా కాలువల్లో ప్రయాణించేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు నిలవ వుండకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలని, రహదారులపై చెట్టు కూలిన ప్రాంతాల్లో వెంటనే తొలగించాలన్నారు. కాలువల్లోని వ్యర్థాలను, రహదారులపై పడుతున్న చెట్టు కొమ్మలను, చెత్త దిబ్బలను ఎప్పటికప్పుడు తొలగించాలని, అవసరమైన పక్షంలో చెత్తను తరలించేందుకు మరిన్ని వాహనాలను తెప్పించేందుకు సిద్దంగా వుండాలన్నారు. ఇప్పటికే గుర్తించిన పది లోతట్టు ప్రాంతాల్లో నీరు వీధుల్లోకి, కొన్ని ఇండ్లలోకి రావడాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన కమిషనర్, ఆ ప్రాంతాల ప్రజలను దగ్గర్లోని పునరావాస కేంద్రాలకు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలకు తరలించి వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను, ఆహార పదార్థాలను అందించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కమిషనర్ పర్యటించిన ప్రదేశాల్లో డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, కార్పొరేటర్లు, తాహసిల్దార్ వెంకటరమణ, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఎస్.ఈ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డిఈలు, ఇంజనీరింగ్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్సిపురంలో తుఫాన్ ప్రభావిత జడివాన

- పెద్దేటు వాగు ద్వారా రాయలచెరువుకు చేరుతున్న నీరు
- రాయల చెరువు చుట్టుపక్కన గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రాపురం మండలంలో తుఫాన్ ప్రభావంతో మండలములో ఎడతెరపలేని జడివాన శని ఆదివారాలు కురిసింది దీంతో మండలంలో పలు గ్రామాలలో రైతులు సాగుచేసిన పంట పొలాలు నీరు చేరింది రహదారుల్లో ఏర్పడిన గుంతల్లో నీరు చేరడంతో వాహన సాధకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వర్షం ఎడతెరిపి లేకుండా కురవడంతో పశువులను మేతకు తరలించడానికి కూడా పశువులు కాపరులు ఇబ్బందులు పడ్డారు పలు గ్రామాలలో పంట పొలాల్లో నీరు చేరడంతో రైతులు లబోదిబోమంటున్నారు ఎడతెరిపి లేని వర్షాలు కురవడంతో వంకలు వాగులు సాగర్ మండలంలోని రాయలచెరువుకు అనుసంధానమైన పెద్దేటి వాగుల ద్వారా నీరు చేరుతుంది నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, వాగులు వంకలను పరిశీలన

**- తాహసిల్దార్ సుధీర్ రెడ్డి**

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం తుఫాను ప్రభావం ఎక్కువగా ఉంది లోతట్టు ప్రాంతంలో ఉన్న మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆయా గ్రామాలకు సంబంధించిన అధికారులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు సమాచార అందించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షితమైన ప్రాంతాలకు తరలించాలన్నారు. చిట్టత్తూరు వద్ద ఉన్న కాజు వేను, కార కొల్లు వద్దనున్న కాజువే పరిశీలించి ఆ మార్గాన వాహనాలు వెళ్లకుండా వాహనదారులకు సూచించారు. అనంతరం రోడ్డు కు అడ్డంగా చెట్లు కొట్టేసి టాక్టర్ ట్రక్కును అడ్డంగా పెట్టించారు. సిఐ విక్రం మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. వాగులు వంకల దగ్గర ప్రయాణికులకు ఇబ్బందుల కలగకుండా ఉండాలని పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి వాహనదారులు ఆ మార్గానా వెళ్లకుండా వారికి నీటి ఉధృత ఎక్కువగా ఉందని తెలియజేశారు.

## బాధితురాలికి తుడా ఛైర్మెన్ పరామర్శ



**పాకాల, మేజర్‌న్యూస్:** పాకాల మండలం గాదంకి పంచాయతీ పరిధిలోని బత్తినవారి పల్లికి చెందిన బాల శేఖర్ రెడ్డి తల్లి అనారోగ్యంతో స్విమ్స్ ఆసుపత్రిలో చేరారు. శ్వాసకోశ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం రాత్రి తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆమెను పరామర్శించారు. తనయుడు బాల శేఖర్ రెడ్డితో ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. త్వరగా ఆమె కోలుకుంటుందని బాల శేఖర్ రెడ్డికి ధైర్యం చెప్పారు. ఏ అవసరం వచ్చిన మేమున్నామంటూ భరోసా కల్పించారు.

## తుపాన్ ప్రభావితప్రాంతాల్లో సీఐ సుడిగాలి పర్యటన



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గంలో మిచౌంగ్ తుపాన్ ప్రమాద పరిస్థితికి నెలకొన్న నేపథ్యంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పలు మండలాల్లోని వాగులు, వంకలు, కాలువలు నదులు పొంగి పొరలి ప్రవహిస్తున్నందున, వాటిని దాటే ప్రయత్నం,సాహసం చేయొద్దని సీఐ శివకుమార్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.

## 18,19 సంవత్సరాల వారిని ఓటర్లుగా చేర్పించండి

**- కమిషనర్ డా. జె అరుణ**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** పోలింగ్ కేంద్రాల పరిధిలో 18, 19 సంవత్సరాల యువతను కొత్త ఓటర్లుగా చేర్పించాలని ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ బిఎల్వోలను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల నమోదు అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం కమీషనర్ తనిఖీ చేశారు. ఇరువారం పరిధిలోని 111, 112 పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న స్పెషల్ సమ్మరీ రివిజన్ -2024 కార్యక్రమాన్ని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో కొత్త ఓటర్ల నమోదుకు ఎన్ని దరఖాస్తులు అందాయని సవరణలు, ఓట్ల తొలగించడం కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తులను క్షుణంగా పరిశీలించారా, సరైన దస్త్రాలు దరఖాస్తు తో పాటు అందించారా అనే విషయాలపై తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల్లో రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. ఫారం -7 విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నిబంధనల ప్రకారం అనుబంధ దస్త్రాలు, సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ అధికారి, ఎంహెచ్వో డా. లోకేష్, బిఎల్వోలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిర్మూలించాలని ర్యాలీ

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలను నిర్మూలించాలని స్థానిక పెద్దపంజాణి వెలుగు సమాఖ్య కార్యాలయం వద్ద వెలుగు సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం కృష్ణప్ప మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని బాల్య వివాహాలు ఎక్కడైనా జరిగినట్లయితే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలపైన ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలను నిర్మూలించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీసీలు, సంఘమిత్రలు పాల్గొన్నారు.

## ముంచుకొస్తున్న మీ చాంగ్ తుఫాన్

**- అప్రమత్తంగా ఉండాలి తాసిల్దార్ వెల్లడి**



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదివారం నుండి మంగళవారం వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని లోతట్టు ప్రాంతాలకు వెళ్లకుండా ప్రజల అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ మీడియా సమావేశంలో తెలిపారు. చిన్నపిల్లలు బయట వర్షంలో తడవకుండా జాగ్రత్త పడాలని తల్లిదండ్రులకు సూచించారు. వాగులు వంకలు చెరువుల వద్ద ప్రజలు వెళ్లకూడదని ప్రజలకు సూచించారు. ప్రమాదకరమైన పరిస్థితులు ఎదురైనప్పుడు తమ రెవిన్యూ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# 5 లోపు తుది ఓటర్ జాబితా సిద్ధంగా ఉండాలి

**- ఓటర్ నమోదు అధికారి హరిత**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఎన్నికల కమిషన్ ఆమోదించే ఓటర్ జాబితా ఎలాంటి పొరబట్లుకు తావులేకుండా జనవరి 5 లోపు తుది జాబితా సిద్ధంగా ఉండాలని ఓటర్ నమోదు అధికారి, కమిషన హరిత ఆదేశించారు. ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు రెండు రోజులు పాటు నగరంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక పోలింగ్ కేంద్రాలును ఆదివారం కమిషనర్ హరిత పరిశీలించారు. ఈ సందర్భంగా జగన్మాత హై స్కూల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో ఓటర్ నమోదు సూపర్వైజర్, కార్పొరేషన్ రెవెన్యూ అధికారి కేవెల్ వర్మ, బిఎల్ఓ లతో మాట్లాడారు. ముసాయిదా ఓటర్ లిస్టుపై బూత్ లెవల్ ఆఫీసర్స్ తోబాటు సూపర్ వైజర్లు క్షుణ్ణంగా పూర్తి అవగాహన



పోలింగ్ కేంద్రాలలో నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న కమిషనర్ హరిత

కలిగి వుండాలన్నారు. పదికి మించి కలిగి వున్న డోర్ నంబర్లు మీ పరిధిలో ఏమైనా వుంటె మరోసారి వాటిపై పూర్తిగా దృష్టి సారించి, ఎలాంటి పొరబాట్లకు తావులేకుండా పరిశీలించి తుది నిర్ణయానికి రావాలన్నారు. ఇప్పుడున్న ముసాయిదా ఓటర్ లిస్టులో తమ పేరు లేదని ఎవరైనా అడిగితే వెంటనే వారి వివరాలు తీసుకొని నమోదు చేయించాలని, ఇప్పుడున్న లిస్టులోని వారు ఎవరైన మృతి చెంది వుంటె, వారి కుటుంబసభ్యుల నుంచి మరణ ధ్రువీకరణ పత్రం తీసుకొని తొలగించేందుకు ధరఖాస్తు చేయించాలన్నారు. అలాగే గుర్తింపు కల్గిన జాతీయ రాజకీయ పార్టీల ప్రతినిధులుగా వుండే బూత్ లెవెల్ ఏజెంట్ల పిర్యాధులను పరిగణలోకి తీసుకొని విచారించాలని, కొత్త ఓటర్ల నమోదు వివరాలు, తొలగిస్తున్న మృతి చెందిన వారి వివరాలు బి.ఎల్.ఏలకు తెలియజేయాలని, ఎలాంటి తప్పులకు తావులేకుండా ఓటర్ జాబితా రూపొందించేందుకు అందరూ సమిష్టిగా పని చేయాలని ఆదేశించారు.

## ప్రజాతీర్పును గౌరవిస్తున్నాం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** తెలంగాణ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని ఏ.పి.బిఆర్ఎస్ నేత ఆర్కాట్ కృష్ణప్రసాద్ అన్నారు. ఓట్ల లెక్కింపుతో ఘనవిజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి అభినందనలు తెలుపుతూ ఓటమి సర్వసాధారణమని రెండు పర్యాయాలు బిఆర్ఎస్ ను ఆదరించారని నేడు ప్రజా తీర్పును గౌరవిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతిపక్షంలో ఉండి మరింత ప్రజలకు చేరువవుతామన్నారు. తెలంగాణ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులుగా గెలుపొందిన శాసనసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ శాఖ మంత్రిని సన్మానించిన ఎంపీపీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** చిత్తూరు నుంచి నారాయణవనం వెళ్తున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కార్వేటినగరం చేరుకున్న వెంటనే ఎంపీపీ లతా బాలాజీ, పట్టణ అధ్యక్షులు శివ ప్రకాష్ వారి బృందంచే మంత్రిని ఘనంగా సన్మానించారు. మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని, మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని తెలిపారు. వీరి వెంట నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**- నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ థామస్**

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** చంద్రబాబుతోనే రాష్ట్ర అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇంతే డాక్టర్ థామస్ అన్నారు, కార్వేటి నగరం ఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం




పార్టీకి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తెలుగుదేశంతోనే సాధ్యమవుతుంది. భవిష్యత్తు గ్యారెంటీ మీ ఇంటికి మీ థామస్ అనే కార్యక్రమాన్ని వాతావరణం అనుకూలించకపోవడంతో త్వరలో ప్రారంభిస్తామన్నారు. తెలుగుదేశం యొక్క మ్యానుఫ్యాక్చర్ ప్రతి ఒక్కరు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర రైతు కార్యనిర్వ కార్యదర్శి మాదిరాజు జనార్దన్ రాజు, తనయుడు మురళీకృష్ణ రాజు, జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వర రాజు, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ పర్వేజ్, ఎస్సీ సెల్ నాయకులు దామోదరం, బీసీ సెల్ నాయకుడు రవి యాదవ్, మాజీ డి ఎల్ డి హెచ్ చైర్మన్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన తహసిల్దారు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** శని, ఆదివారాల్లో జరిగిన బిఎల్ఓల స్పెషల్ కంపైన్‌లో భాగంగా వెదురుకుప్పం తహసిల్దారు ఆర్ జయంత్ కుమార్ పలు పోలింగ్ కేంద్రాలనుతనిఖీ చేశారు. బి ఎల్ వో లు పనిచేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. మండల స్థాయిలో ఫారం -6 సంబంధించి 220 క్లెయిమ్సులు, ఫారం 7 కు సంబంధించి 84, ఫారం-8 కు సంబంధించి 72 క్లెయిమ్లు అందినట్లు తహసిల్దారు తెలిపారు.



## తెలంగాణలో సత్తా చాటిన కాంగ్రెస్!

**- దొరల పాలనకు మంగళం పాడిన ఓటర్లు**

**- ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాహుల్ బోస్**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలనకు రాష్ట్ర ప్రజలు చమర గీతం పాడారని, సోనియా గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురువేసిందని చిత్తూరు ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాహుల్ బోస్ తెలిపారు. ఆదివారం ఆయన తిరుపతిలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో సోనియా గాంధీ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ రేవంత్ రెడ్డిలు ఛాంపియన్‌లుగా నిలిచి నాయకులను, కార్యకర్తలను ఒకే తాటిపైకి తీసుకొచ్చి కాంగ్రెస్ ను విజయ పదంలో నడిపించడం శుభపరిణామం అన్నారు. తెలంగాణలో దొరల అవినీతి కుటుంబ పాలనకు ప్రజలు విసిగి వేసారి “ప్రగతి భవన్ కోటలు బీటలు” వారేలా తీర్పునిచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ మాటల పార్టీ కాదని చేతల పార్టీ” అని ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందన్న పూర్తి నమ్మకం విశ్వాసంతో బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. తెలంగాణలో నియంత, నిరంకుశ, కెసిఆర్ కుటుంబ పాలనను అక్కడి ప్రజలు ఏ విధంగా తిరస్కరించారో ప్రజలే ఓటర్ల రూపంలో తీర్పునిచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు హామీలను మొదట అమలు చేసి ప్రజల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ చిరస్థాయిగా నిలచిపోతుందని రాహుల్ బోస్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. 2024 ఎన్నికలలో మార్పు కోసం రాష్ట్రంలోని ప్రజలంతా ఎదురు చూస్తున్నారని, అదే జరిగితే కాంగ్రెస్ కొంతవరకు పుంజుకునే అవకాశం ఉందన్నారు ఉందని చెప్పారు.

## బిజెపి గెలుపు హర్షించదగ్గ విషయం

**- బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు డా. చంద్రప్ప**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గడ్ రాష్ట్రాలలో బిజెపి అధికారంలోకి రావడం హర్షించదగ్గ విషయమని భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు డా. చంద్రప్ప అన్నారు. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అందిస్తున్న సమర్ధవంతమైన పరిపాలనను చూసి దేశంలో ప్రజలు బిజెపిని ఆదరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రాజస్థాన్, ఛత్తీస్ గడ్ రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ వారు చేసిన అవినీతి, అరాచక పాలన కారణంగా ఆయా రాష్ట్రాల ప్రజలు కాంగ్రెస్ ను విశ్వసించలేదని డా. చంద్రప్ప తెలిపారు. గత 2018 అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే తాజా ఎన్నికలలో తెలంగాణలో బిజెపికి సీట్లతో పాటు ఓట్లు కూడా భారీగా పెరిగాయని డా. చంద్రప్ప స్పష్టం చేశారు. దేశంలో క్రమక్రమంగా బిజెపి విస్తరిస్తుందని చెప్పడానికి ఈ ఫలితాలే నిదర్శనమని, ఇదే స్ఫూర్తితో కేంద్రంలో మరొకసారి నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ఆయన వివరించారు.

# కుప్పంలో కాంగ్రెస్, వీసీకే పార్టీ నాయకుల సంబరాలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా వీ సీ కే పార్టీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కుప్పం బస్టాండ్ కుడాలి అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్, వీసీకే పార్టీ ఆధ్వర్యంలో పాటకాయలు పేలుస్తూ అంగరంగ వైభావంగా సంబరాలు జరుపుకొన్నారు. ఈ శుభసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణలో అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించి విజయవంతం చేసిన తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, భవిష్యత్తులో భారత దేశ ప్రధానమంత్రి రాహుల్ గాంధీ అవుతారని కాంగ్రెస్ పార్టీ తోనే భారతదేశ అభివృద్ధి సాధ్యమని, నరేంద్ర మోడీ పోవాలి కాంగ్రెస్ పార్టీ రావాలి నిరంకుశ తత్వ పార్టీ పోవాలి ప్రజాస్వామ్యం గెలవాలంటూ నినాదాలు చేశారు. భారత దేశ స్త్రీలకు కాంగ్రెస్ మరియు వీసీకే పార్టీ తోనే భద్రత సాధ్యమని, బిజెపి పరిపాలనలో స్త్రీలపై దేశంలో అనేక చోట్ల అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా వీసీకే పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎం బాలకృష్ణ మాట్లాడుతూ,


కుప్పంలో కాంగ్రెస్, వీసీకే పార్టీ నాయకుల సంబరాలు

ఇండియా కూటమిలో వీసీకే పార్టీ ప్రధాన పాత్ర పోషిస్తుందని ఈ యొక్క కూటమి భారత రాజ్యాంగాన్ని రక్షించుట కొరకు పోరాడుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగం పై ప్రమాణ స్వీకారం చేసి రాజ్యాంగంగాన్ని తుంగులో తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తంచేసారు. గతంలో కర్ణాటక రాష్ట్రంలో బిజెపి పార్టీకి కర్ణాటక ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. బిజెపి పార్టీ కులాలు మధ్య మతాల మధ్య వర్ణాలు మధ్య విభజన సృష్టించి విధ్వంసాలు సృష్టించేస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలను గులాములును చేసి ముస్లింలను భూతంలాగా చూపించి అధికారం చలాయించడమే బిజెపి యొక్క రణ తంత్రం అని చెప్పుకొచ్చారు. భారతదేశ 70 శాతం ఉన్న సంపదనంతా 20 శాతం ఉన్న అగ్రకులలా వారు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2014లో విదేశాల్లో ఉన్నటువంటి నల్లధనాన్నివెనక్కి తీసుకొవచ్చి ప్రతి వ్యక్తి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని వాగ్దానం చేసిన బిజెపి ప్రజలను మోసం చేసిందని వాపోయారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బిజెపి మాట ఏమైందన్నారు. నిరుద్యోగంతో భారతదేశ యువతను నడిరోడ్డున ముంచేసారని, భారతదేశంలో బిజెపి ప్రభుత్వాన్ని ఓడించి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలన్నారు. భారతమాతకే జై అంటూ భారతదేశ స్త్రీలను నగ్నంగా మణిపూర్ లో ఊరేగింపు చేసిన దుర్మార్గ బిజెపి పాలనే ఇందులకు నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేశవులు, సీసీకే పార్టీ కుప్పం నియోజకవర్గం అధ్యక్షుడు గోవిందప్ప, శాంతిపురం మండల వీ సీ కే పార్టీ కన్వీనర్ బి తిమ్మరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## పట్టణానికి చేరిన ఈవీఎంలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని మండలాలలో ఉన్న ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈవీఎంలు, వివిటి ప్యాట్లు జిల్లా కేంద్రం నుంచి తాహసిల్దార్ కార్యాలయానికి ఆదివారం చేరుకున్నాయని ఎమ్మార్వో సీతారాం తెలిపారు. వీటిని వివిధ రాజకీయ ప్రతినిధుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన తాత్కాలిక గోడౌన్లలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సోమవారం నుండి ఈవీఎంలు, వివిటి ప్యాట్లపై అవగాహన కల్పిస్తామన్నారు.

## ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలి

**- అధికారులను ఆదేశించిన తుడా ఛైర్మెన్**


ముంపు ప్రాంతాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** మూడు రోజులు పాటు భారీ తుఫాను నేపథ్యంలో సింహాల నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులందరూ అందుబాటులో ఉండాలని తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆదేశించారు. రూరల్ మండల పరిధిలో తుఫాన్ ప్రభావంతో సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాల్లో తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆదివారం ఆకస్మికంగా పర్యటించారు. అధికారులతో కలిసి సహాయక చర్యలకు శ్రీకారం చుట్టారు. ప్రజలు అధైర్య పడవద్దని, ధైర్యంగా ఉండాలంటూ భరోసా కల్పించారు. తుఫాను ప్రభావంతో కురిసిన వర్షానికి తిరుపతి రూరల్ పరిధిలో జనజీవనం సమస్యాత్మకంగా మారింది. ఈ పరిస్థితుల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టారు. తిరుచానూరు, యోగిమల్లవరంలో తుఫాను దాటికి లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరాయి. తూడా ఛైర్మెన్ అధికారులతో కలిసి అక్కడకు చేరుకొని పరిస్థితులను ఆరా తీశారు. ఇళ్ల మధ్యకు చేరుకున్న నీటిని మళ్ళించే చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో ఇండ్లలో నీరు చేరడంతో ఆ ప్రాంతాల్ని పరిశీలించి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. కాలువల్లో నీరు సజావుగా వెళ్లేలా చెత్త తొలగించాలన్నారు. పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. ప్రమాద పరిస్థితులను ముందుగా అంచనా వేసి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. త్రాగు నీరు సరఫరా, విధ్యుత్ సరఫరా కు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు.

## తెలంగాణలో కాంగ్రెస్ విజయం సాధించడంతో సంబరాలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కార్వేటినగరం చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు, ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బాణాసంచా కాల్చి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తారా సింగ్ గౌతమ్ రాజు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి : ఆర్డీవో



**తిరుపతి, మేజర్‌న్యూస్:** మీచౌంగ్ తుఫాను నేపథ్యంలో అధికారులందరు అప్రమత్తం చేస్తూ, ఎప్పటికప్పుడు ఎలాంటి సమస్య లేకుండా చూడాలని ఆర్డిఓ సూచించారు. తిరుపతి రూరల్ మండలం యోగిమల్లవరం, తనపల్లి, కుంట్రపాకంలో స్వర్ణ ముఖి నది ప్రవహించే ప్రాంతాలను, లోతట్టు ప్రాంతాలను తుడా ఛైర్మెన్, తిరుపతి ఆర్డీఓ నిషాంత్ రెడ్డి ఆదివారం పర్యటించారు. అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. మరో రెండు రోజులు అప్రమతంగా వుండాలని ఆదేశాలిచ్చారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో విస్తారంగా వర్షాలు

**- లోటు ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారులు బందోబస్తు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి వాగులు, వంకలు పొంగుతున్నాయి శ్రీకాళహస్తి పట్టణంలో లొతట్టు ప్రాంతాలు జలమయం కావడం జరిగింది, శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్ ఎం రమేష్ బాబు సిబ్బంది నిరంతరం వర్షపు నీరు నిలువ ఉండకుండా క్లియర్ చేస్తూ ఉన్నారు, తొట్టంబేడు మండలంలో తాహసిల్దార్ ఎర్రమరెడ్డి సుధీర్ రెడ్డి లోతట్టు ప్రాంతాలలో పర్యటించి ప్రజలకు వాహనదారులకు సలహాలు, సూచనలు ఇచ్చి రెవెన్యూ సిబ్బందిని కాలవలు, వాగులు, వంకలు దగ్గర బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏర్పేడు మండలంలో చిందేపల్లి యానాది కాలనీలో గుడిసెలో గోడ కూలి చిన్న బిడ్డ చనిపోవడం జరిగింది. ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని ప్రజా సంఘాలు కోరుతున్నారు, కొత్తవిరాపురం గోవిందవరం, మోదుగులపాలెం సచివాలయం వాలంటరీలు స్వర్ణ ముఖి నది దగ్గర బందోబస్తు చేస్తున్నారు, శ్రీకాళహస్తి నియోజకవర్గం మండలాలు పోలీసులు, వారి సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేసి వాగులు, వంకల దగ్గర వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పంచాయతీలలో వాలంటరీలు సబ్ విలేజ్ లలో తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. వర్షాలకు జాగ్రత్తగా ఉండాలని సలహాలు ఇస్తున్నారు.

## చుక్కల నిడుగల్లు ఎల్లమ్మ తల్లికి బంగారు తాలు బొట్టు సమర్పణ

**- వైయస్సార్ పార్టీ మహిళా నేత బియ్యపు పవిత్ర రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం చుక్కలనిడిగలు గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి జాతర సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి కుమార్తె శ్రీపవిత్ర రెడ్డి ఎల్లమ్మ అమ్మవారికి సారె బంగారు తాలుబొట్టు చేయించి ఇచ్చారు, సందర్భంగా బియ్యపు పవిత్ర రెడ్డి, సర్పంచ్ చుక్కల కిరణ్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని పంటలు బాగా పండి రైతు కుటుంబాలు సుఖ సంతోషాలతో జివించాలని ఎల్లమ్మను కోరుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ చుక్కల కిరణ్, మాధవ్, ప్రవీణ్, ధనశేఖర్, నవీన్, సుబ్రమణ్యం, పెంచుల్ రామయ్య, ఎలయ్య, మల్లీకార్జున్ రాజు, కృష్ణంరాజు, చుక్కల వెంకట్ రమణయ్య గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైకల్యం శరీరానికే కాని.. మనసుకు కాదు..



**గంగవరం, మేజర్‌న్యూస్:** సమాజంలో అంగవైకల్యంతో బాధపడుతున్న పిల్లలకు వైకల్యం అనేది శరీరానికే గాని మనసుకు కాదని మండల విద్యాశాఖ అధికారి కె వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రం గంగవరం ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారులు ఆధ్వర్యంలో మండల ఐ ఈ ఆర్ పి లు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని భవిత కేంద్రం వద్ద జాయినింగ్ దా డాట్స్ ఫౌండర్ ధనంజయ్ సహకారంతో జరోధ కంపెనీ వారు దివ్యాంగుల పిల్లల కోసం ఆడుకునే పరికరాలు ఊయలలు, వాకర్లు మరియు వీల్ చైర్స్ సుమారు రూ.100000 విలువగల వస్తువులుఉచితంగా ఏర్పాటు చేశారు. వీటిని మండల విద్యాశాఖ అధికారులు జే ఈ ఆర్ టిటీచర్స్ వాటిన ప్రారంభించారు. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లలు అందరిలాగే అన్ని విషయాలలో సమానమని వారిని తక్కువగా చూడకూడదని, తల్లిదండ్రులు వారిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని, వైకల్యం శరీరానికే కానీ మనసుకు కాదని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. సమగ్ర శిక్షణ వారు వీరి కోసం ప్రతి మండల కేంద్రంలోనూ భవిత సెంటర్ ఏర్పాటుచేసి వారికోసం ఇద్దరు ఉపాధ్యాయులని నిర్మించి వారి ద్వారా అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని వాటిని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగానే బంగారు పాల్యానికి సంబంధించిన పి వి సతీష్ దివ్యాంగుల కోసం మూడువేల రూపాయలలో బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, గంగవరం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రూప, దేవేంద్ర, ఐఈఆర్ టి ఉపాధ్యాయులు సురేఖ, త్రిలోక్, మరియు అశోక్ కుమార్, ఐటిడి వాలంటీర్లు ఎన్. విజయ్, సౌమిత, నవీన్, బాబు మరియు సిఆర్ పి రాజన్న, గాయత్రితో పాటు విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ సంతాన సంపద ఆలయ రాతి ముఖ మండపానికి భూమి పూజ

**తిరుపతి మేజర్ న్యూస్ ::**
విక్రుతమాలలో వెలసియున్న శ్రీ సంతాన సంపద వెంకటేశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా నూతన రాతి ముఖ మంటపానికి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ భూమి పూజ చేశారు. ఆదివారం ఆలయంలో స్వామి వారికి పూజలు నిర్వహించిన అనంతరం కుటుంబ సమేతంగా రాతి మండపానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ 24 రాతి స్థంభాలతో నిర్మిస్తున్న మండపాన్ని వచ్చే వైకుంఠ ఏకాదశిలోగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నా మన్నారు. విక్రుతమాలలో శిధిలావస్థకు చేరుకున్న వెంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని జీర్ణోద్దరణ చేసే అవకాశాన్ని భగవంతుడు తనకు కలిగించాడన్నారు. శ్రీవారి ఆశీసులతో పాటు తమ అభిమాన నేత పవన్ కళ్యాణ్ సహకారంతో





ఆలయంలో నిత్య కైంకర్యాలు నిర్వహిస్తున్నామన్నారు. రాతి ముఖ మండపం నిర్మిస్తే ఆలయానికి మరింత ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతాన సంపద వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ గారు, ఆలయ ట్రస్ట్ బోర్డ్ మెంబర్స్ పసుపులేటి వెంకట ప్రసాద్ మరియు పసుపులేటి శివప్రసాద్, ముని కృష్ణయ్య, యుగంధర్, గ్రామ సర్పంచ్, గ్రామ పుర ప్రజలు పాల్గొన్నారు..

# వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపడుతున్న సర్పంచ్ నగేష్



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** గత రెండు రోజులుగా మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు పట్టణంలో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఆదివారం తుఫాన్ ప్రభావం వలన కురిసిన భారీ వర్షాలకు ఎగువ ప్రాంతాల నుండి వర్షపు నీరు రేణిగంట పంచాయతి పరిధిలోని ఉన్న ప్రాంతాలలో నివసిస్తున్న ఇళ్లలోకి భారీగా నీరు చేరుకోవడంతో స్తానిక ప్రజలూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్న నేపద్యంలో సమచారం అందుకున్న రేణిగుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ నగేష్ తన సిబ్బందితో కలిసి ముంపు ప్రాంతాలలో సహాయక చర్యలు చేపట్టారు. వర్షపు నీరుతో వీధులు రోడ్లు జలమయిమై కరెంట్ స్తంభాలు కూలిపోయి విద్యుత్కు అంతరాయం కలిగడంతో భగత్ సింగ్ కాలనీ వద్ద వంక ఉదృతంగా ప్రవహించి ఆ ప్రాంతమంతా అయన చర్యలూ చేపట్టారూ. సర్పంచ్ నగేశం తెల్లవారుజామున నుంచి పంచాయతీ పరిధిలో సుడిగాలి పర్యటనలు చేస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు. ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ జెసిబి సాయంతో యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపట్టారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ పరిధిలో పర్యటిస్తూ ప్రజలకు సేవ చేయడంలో సర్పంచ్ విజయం సాధించి స్తానిక ప్రజల చేత సర్పంచ్ నగేశం ప్రసంశలు అందుకున్నారు. వీరితో పాటు వైకాపా ముస్లిం మైనార్టీ నాయకులు షబ్బీర్ అహ్మద్ వార్డు మెంబర్ ఈశ్వరి పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెనుమూరులో మిచౌంగ్ తుఫాన్ ప్రభావం

**- పెనుమూరు 45.2 శాతం వర్షపాతం నమోదు**



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** (మిచౌంగ్) తుఫాన్ ప్రభావం వల్ల శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం కురుస్తున్న వర్ష ప్రభావంతో పెనుమూరు మండలంలో 45.2 శాతం వర్షపాతం నమోదు అయిందని పెనుమూరు తాసిల్దార్ కళావతి తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండంతో ప్రభావంతో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయని మండల ప్రజల చెరువులు వాగులు వద్ద వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా గత రెండు రోజుల కురుస్తున్న వర్షాల వల్ల మండలంలోని కలవగుంట జలాశయం వద్ద అధికారులు నీటిమట్టాన్ని పరిశీలించి జలాశయం నుంచి ఒక గేటు తెరిచి దిగునీటిని విడుదల చేశారు. ఈ జలాశయం వద్ద పెనుమూరు ఎస్ఐ అనిల్ కుమార్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను నిర్వహించారు.

# నేడు ఎస్వీయూ కి సెలవు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**
వాతావరణ శాఖ మూడు రోజులపాటు భారీ తుఫాను నేపథ్యంలో సోమవారం శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం కు సెలవు ప్రకటిస్తున్నట్లు రిజిస్టర్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నుంచి తిరుపతిలో భారీ వర్షాలు కులుస్తున్న కారణంగా సెలవు ప్రకటించామని తెలియజేశారు. యూనివర్సిటీకి సంబంధించిన అన్ని శాఖధిపతులు, సెక్షన్ హెడ్లు, అత్యవసర సిబ్బంది విధులకు హాజరుకావాలన్నారు.

# జ్యోతిష్య శాస్త్రంతోనే మానవ మనుగడకు దశా నిర్దేశం

**ఘనంగా మూసిన పాంచరాత్ర ఆగమ సదస్సు**



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**
పాంచరాత్ర ఆగమంలో తెలియజేసిన జ్యోతిష్య శాస్త్రంతోనే మానవ మనుగడకు దశా నిర్దేశమని జాతీయ సంస్కృత విద్యాపీఠం ఆచార్యులు చక్రవర్తి రంగనాథన్ తెలియజేశారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు, భగవత్‌శాస్త్ర పాంచరాత్ర ఆగమ సంరక్షణ సభ సంయుక్త ఆధ్వర్యంలో తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం వద్దగల ఆస్థానమండపంలో అఖిల భారత భగవత్‌శాస్త్ర పాంచరాత్ర ఆగమ విద్వత్ సమ్మేళనం ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆచార్య రంగనాథన్ మాట్లాడుతూ, పాంచరాత్ర ఆగమంలో భారత నాట్యం, సంగీతం, వాద్యం, జ్యోతిష్య శాస్త్రాలు ఇమిడి ఉన్నాయని తెలిపారు.
వామనాచార్యులు, భగవద్ రామానుజాచార్యులు, వేదాంత దేశికర్ పాంచరాత్ర ఆగమాన్ని రక్షించారని వివరించారు. అనంతరం పాంచరాత్ర ఆగమ శాస్త్ర విశేషాలకు చెందిన "శ్రీభవిష్యకర సంహిత" గ్రంధాన్ని జాతీయ సంస్కృత విద్యాపీఠం విశ్రాంత ఆచార్యులు ఎల్ ఎన్ భట్టర్ ఆవిష్కరించారు. తరువాత తిరుమల ధర్మగిరి వేద విజ్ఞాన పీఠం, ఎస్వి వేద విశ్వవిద్యాలయం, మేల్కోటి వేద పాఠశాల, శ్రీరంగం వేద పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని పాంచరాత్ర ఆగమ విశేషాలు వివరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ పాంచరాత్ర ఆగమ సలహాదారులు శ్రీనివాసచార్యులు, ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ పురుషోత్తం పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ విజయంపై పాకాలలో సంబరాలు



**పాకాల, మేజర్‌న్యూస్:**
తెలంగాణలో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంతో చంద్రగిరి నియోజకవర్గం పాకాల బస్టాండ్ వద్ద పిసిసి కార్యదర్శి కలికిరి నారాయణ స్వామి ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి, మితాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ విజయం ప్రజలలో కాంగ్రెస్ పట్ల మారుతున్న దృక్పధానికి నిదర్శనం అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఇదే ఫలితాలు దేశవ్యాప్తంగా రాబోతున్నాయన్నారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లోనూ కాంగ్రెస్ విజయడంకా మోగించడం తధ్యమని, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపీ కి ప్రత్యేక హెూదా ఇవ్వడం తధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి కాంగ్రెస్ నాయకులు వీరమోహన్,పూతలపట్టు కాంగ్రెస్ నాయకులు పరదేశి,మహిళా కాంగ్రెస్ నేతలు రాణి యాదవ్, విక్టోరియా, నాయకులు ప్రభాకర్, వెంకటేష్, దిలీప్, నాగరాజు నాయుడు, కుమారస్వామి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్పందన కార్యక్రమం రద్దు

**జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి**



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్**
ప్రతి సోమవారం జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరం నందు గల స్థానిక ఏ ఆర్ పోలీస్ కార్యాలయం నందు నిర్వహించే స్పందన కార్యక్రమం తుఫాను కారణంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పై విషయాన్ని జిల్లా ప్రజలు గుర్తించి వ్యయ ప్రయాసలకు పాల్పడి రాకండని తెలిపారు.

# వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

**తిరుపతి, మేజర్‌న్యూస్:**
తుఫాను ప్రభావంతో తిరుపతి నగరంలో ఎడతెరిపిలేని వర్షం కురుస్తుండడంతో పలు కాలనీలు లోతట్టు మయమయ్యాయి. ఆదివారం లోతట్టు ప్రాంతాలను టిడిపి తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ పరిశీలించారు. లోతట్టు ప్రాంతాలలో నీట మునిగిన నివాస గృహాల్లోని ప్రజలకు విద్యుత్ సరఫరా కూడా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. నగరపాలక సంస్థ అధికారులు దృష్టి సారించి సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. మీ వంట ఒకటో డివిజన్ అధ్యక్షులు వెంకటేష్, నరేష్, యుగంధర్, ముని, ఇంద్ర, రత్న, లత పార్టీ కార్యకర్తలు ఉన్నారు.



# పాలస్తీనా ప్రజలకు సంఘీభావం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

ఇజ్రాయిల్ దురాక్రమణపై విముక్తికి పోరాటం చేస్తున్న పాలస్తీనా ప్రజలకు ప్రపంచ ప్రజలతో పాటు మనం కూడా సంఘీభావం తెలపాలని సీనియర్ జర్నలిస్టు రాఘవ శర్మ పిలుపునిచ్చారు. తుఫాను ప్రభావిత భారీ వర్షంలో సైతం పౌరచైతన్య వేదిక ఆధ్వర్యంలో అమరావతి నగర్ లో నారాయణ స్కూల్లో జి.ప్రతాప్ సింగ్ అధ్యక్షతన ఆదివారం పాలస్తీనా ప్రజల పోరాట సంఘీభావ సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ జర్నలిస్ట్ ఏ.రాఘవశర్మ మాట్లాడుతూ, తొలి నుంచీ పాలస్తీనాకు భారత దేశం వెన్నుదన్నుగా ఉందన్నారు. దేశంలో మతోన్మాద శక్తులు బలపడడంతో దురాక్రమణ దారైన ఇజ్రాయిల్ వైపు మొగ్గు చూపడం మొదలైందని గుర్తు చేశారు. దేశంలో తమ హక్కుల కోసం పోరాడుతున్న కశ్మీర్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, మధ్య భారతదేశంలోని ఆదివాసీలను అణచివేయడానికి భారత ప్రభుత్వం ఇజ్రాయిల్ నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలను కొనుగోలు చేస్తోందని ఆరోపించారు. జర్నలిస్టులు, రచయితలు, మేధావులు, మానవ హక్కుల కార్యకర్తలు, ప్రతిపక్ష నాయకుల సెల్ ఫోన్లపై పెగాసెస్ స్పైవేర్ ను ఉపయోగించి వారి గోప్యత హక్కును కేంద్ర ప్రభుత్వం కాలరాచేలా చేసిందన్న ఆరోపణను గుర్తు చేస్తూ, ఈ పెగాసెస్ స్పైవేర్ సృష్టించింది ఇజ్రాయిల్ అన్న విషయం మనం మర్చి పోకూడదని పేర్కొన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కె.కుమార్ రెడ్డి మాట్లాడుతూ, పాలస్తీనా–ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్నది యుద్ధం కాదని, మారణహోమమని అన్నారు. యుద్ధం పేరుతో బాంబులు వేసింది సైన్యం పైన, దళారీలపైన కాదని, పౌరులపైన, ఆసుపత్రులపైన, రోగులపైన, డాక్టర్లు, వైద్య సిబ్బందిపైన, ఐక్యరాజ్య సమితి శరణార్థుల శిబిరాలపైన, జర్నలిస్టుల పైన బాంబులు వేశారని గుర్తు చేస్తూ, ఇది చాలా దుర్మార్గమని ఆరోపించారు. ఇజ్రాయిల్ దుర్మార్గానికి వ్యతిరేకంగా పాలస్తీనా పౌరులకు సంఘీభావంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రదర్శనలు జరిగాయని గుర్తు చేశారు.

సభకు అధ్యక్షత వహించిన పౌరచైతన్య వేదిక సభ్యుడు ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ యుద్ధం మొదలవగానే నిజం చనిపోతుందని, తరువాత ప్రజలు చనిపోతారని వ్యాఖ్యానించారు. రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ ముషీర్ అహ్మద్ మాట్లాడుతూ యుద్ధం ఒక రాక్ష స క్రీడ అని అన్నారు. సామాజిక కార్యకర్త అజీజ్ బాషా పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా చేసిన తీర్మానాన్ని సభికులంతా తమ హర్షద్వానాలతో ఆమోదించారు. హరీష్, మహేష్, తేజస్వీ, ఉన్నతి, అజయ్, మహ్మద్ అసీఫ్ లు హాజరై ఈ సదస్సులో ప్రసంగించారు.

## మనువాదంతో పోరాటమే పంచుకుందాం రా

**- వర్తమాన తెలుగు కవిత్వానికి గొప్ప చేర్పు కృపాకర్ పోనుగోటి కవిత్వం**



**పలమనేరు, మేజర్ న్యూస్:**

పట్టణంలోని స్థానిక కళామందిరంలో పోనుగోటి కృపాకర్ కవితా సంపుటి పంచుకుందాం రా! "కవితా సంపుటి" పరిచయ సభ ఆదివారం ఉదయం నుండి సాయంకాలం వరకునిర్వహించారు. అద్భుతమైన కవిత్వాన్ని కృపాకర్ అందించాడని వక్తలు పేర్కొన్నారు. "బహుజన సాహిత్యానికి ఒక మేలిమ కూర్పు పంచుకుందాం రా!" కవిత్వం అనే అంశం పైన జరిగిన చర్చాకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కవులు పాల్గొన్నారు. ప్రసిద్ధ సాహితీవేత్తలు జూపాక సుభద్ర,డాక్టర్ కవితశ్రీ, డి. కుమారస్వామి రెడ్డి, దోర్నాదుల సిద్ధార్థ, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి,బాబ్జి, గంటా మోహన్, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత పల్లిపట్టు నాగరాజు,యుగంధర్,గిరిధర మూర్తి,జి.శ్రీనివాస,మల్లిచెట్ల దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి తులసి నాదం నాయుడు, పుష్ప, పలమనేరు రచయితల సంఘం అధ్యక్షులు పలమనేరు బాలాజీ, కవి పోనుగోటి కృపాకర్ దంపతుల్ని ఘనంగా సత్కరించారు.

## కాళహస్తి నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలందరు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణం ప్రాంతంలో వర్షం వల్ల ఏదైనా సమస్య ఏర్పడితే వెంటనే కాల్ సెంటర్ కు, లేదా వాలంటీర్ ద్వారా పురపాలక కమిషనర్ కు సమాచారం అందించండి. మండలాలులో ఏ సమస్య అయినా వస్తే వెంటనే వాలంటీర్ ద్వారా ఎంపీడీవో లేదా తాహసిల్దార్ కార్యాలయానికి సమాచారం అందించండి. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న వారందరూ మీకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే మాకు తెలియజేయండి మీకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు.

అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి వారికి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. తుఫాన్ వల్ల ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే 0877-2236007 9347755466 ఈ ఫోన్ నెంబర్లకు తెలియజేయాలని కోరారు.

## మండలం లో మకాం వేసిన ఏనుగులు

**- భయాందోళన లో రైతులు ,ప్రజలు**

**భైరెడ్డిపల్లి మేజర్ న్యూస్**

మండలంలో గత కొన్ని రోజులగా 15 ఏనుగులు గుంపు మకాం వేయడం తో రైతులు ప్రజలు భయాందోళన కు గురవుతున్నారు . చీకటి పడితే అటవిసరిహద్దు గ్రామాల్లోని పంట పొలాలపై ఏనుగుల గుంపు స్వైర విహారం చేస్తున్నాయి .కోత దశలో ఉన్న వరి, బీన్స్, టమోటా పంటలను నేల మట్టం చేస్తున్నాయి.

వెంగమవారిపల్లి గ్రామ శివారున ఉన్న కొత్త చెరువు సరిహద్దులో ఉన్న సుబ్రమణ్యం,దేవప్ప భాస్కర్ పంట పొలాలపై శుక్రవారం అర్ధ రాత్రి 15 ఏనుగుల గుంపు చొరబడి నేల మట్టం చేసాయి. కోత కోసి కుప్పం పెట్టిన వరిని సైతం వదలకుండా తినివేశాయి. సుమారు 2 లక్షలు నష్టం చేకూరిందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 4 సంవత్సరాలుగా ఏనుగుల భారీ నుండి పూర్తిగా నష్టవాటిల్లింది.

## పుష్కరిణిలోకి భక్తులు తాత్కాలిక నిలిపివేత

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

తిరుపతిలో గత రెండు రోజులుగా మిచాంగ్ తుపాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా కపిలతీర్థంలో నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. భక్తుల భద్రత దృష్ట్యా, పరిస్థితి సాధారణ స్థితికి వచ్చే వరకు పుష్కరిణి నీటిలో పుణ్యస్నానాలు ఆచరించే భక్తుల అనుమతిని టీటీడీ తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. కావున ఈ విషయాన్ని భక్తులు గమనించి టీటీడీకి సహకరించాలని కోరారు.

## రైతులు అప్రమత్తం గా ఉండండి

**పలమనేరు వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వై అన్నపూర్ణదేవి**

**పలమనేరు మేజర్ న్యూస్**

ప్రస్తుతం బంగళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం రోజు రోజుకు తుఫానుగా బలపడుతున్నందున రైతులు అప్రమత్తంగా వుండి తమ ఏంటలను కాపాడుకోవాలని పలమనేరు వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వై అన్నపూర్ణదేవి ఓ ప్రకటనలో కోరారు. పలమనేరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని ఏడు మండలాల్లో ప్రస్తుతం 1610 ఎకరాల్లో వరిపంట 225 ఎకరాల్లో రాగి పంట 150 ఎకరాల్లో మొక్క జొన్న పంట కోతకు సిద్ధంగా వున్నది. ఈ తుపాను ప్రభావం వల్లే కురిసే వర్షాలు పొలాల్లో నిలిచే నీటిని వంటనే బయటకు వదిలేయాలి. వరి పంటను కొసి పైరు చేనులో వున్న పరిస్థితుల్లో వెంటనే పైరును కట్టలు కట్టి వర్షంకు తడవకండా జాగ్రత్త చేసుకోవాలి. తడిచిన పైరులో మొలకులు రాకుండా 5%. ఉప్పు ద్రావణంను పిచికారీ చేసుకోవాలి. ఇది వరకే ఫైరును కో సిన ధాన్యాన్ని టార్పాలిన్ పట్టలతో కప్పి ఉంచి సురక్షిత ప్రాంతం లో ఆర బెట్టు కోవాలని సూచించారు. పై అంశాల పై ఏడు మండలాల పరిధిలోని రైతు భరోసా కేంద్ర సిబ్బంది కి అవగాహన కల్పిస్తూ తుపాను ప్రభావం తగ్గే వరకు సిబ్బంది అందరు గ్రామాల్లో పర్యటిస్తూ , రైతులకు అం దుబాటులో వుండి, ఎప్పుటికప్పుడు రైతులకు 'పై సూచనలను అందించాలని ఆదేశించారు. ఆదేవిధంగా గ్రామాల పరిస్థితిపై ఎప్పటికప్పుడు పై అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

## రైతు లకు అందుబాటులోలేని వ్యవసాయ అధికారులు

**- రబీలోను రైతుకు తీరని కష్టాలు**

**ఐరాల (మేజర్ న్యూస్)**

జిల్లా వ్యవసాయ ఉన్నత అధికార్లు పర్యవేక్షణ లోపం కారణంతో ఐరాల మండల వ్యవసాయశాఖ అధికారి,సిభందిరైతులకు అందుబాటులో ఉండి వ్యవసాయ పంటలకు దిగుబడి కావడానికి అవసరమైన సలహాలు,సూచనలు,ఇవ్వక పోవడం చేత రబీసీజన్ లో నీటిఆధారపంటలుగా వేసే పంట లకు వివిధ రకాల తెగుళ్లు సిసోకి తీరని కష్టాలు ఏదురైందని మండలంలోని రైతులుఆరోపిస్తున్నారు.మండలం లోని రైతులు రబీసీజన్ నీటిఆధార పంట లుగా రాగి,మిరప,ధనియాలు, వరి, వీరు శనిగ, తదితర పంటలు ప్ర వేటు వడ్డీ వ్యాపారస్తుల అద్ద 2 నుంచి5 రూపాయలు వరకు వడ్డీలకు, మరి కొందురు రైతులు బంగారు నగలు తాకట్టు పీట్టి పంటలపై పెట్టుబడి పెట్టిన పలితంగా సకాలంలో తమకు సలహాలు ఇచ్చే వ్యవసాయశాఖ అధికారులు సలహాలు సూచనలు కరువు కావడంతో గోరు చుట్టూ.రొకటి పోటుల మారిందని రైతులు వాపోతున్నారు. మండలంలోని కొండకింద ఉన్నగ్రామాలలో వ్యవ సాయ భోర్లో లో నీరు ఉండటంచేతరబీసీజన్లోనైనా గత ఖరీఫ్ సీజన్ లో నష్టపోయిన పెట్టుబడి ని అన్నా రబీసీజలో కొంత మేరకు అప్పులు తీరుతుందని ఆశతో పంటలు సాగు చేశారు. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి సాగుచేస్తున్న వరి పంటలకు అగ్గి తెగులును సోకి నష్టం వాటిల్లిందని కొందురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటలకు వివిధ రకాల తెగుళ్లు సోకితే కనీసం సలహాలు,సూచనలు కోసం మండల కేంద్రం లో ఉన్న వ్యవసాయశాఖ కార్యాయం లో ఎవ్వరు లేకపోవడం కారణం గా అదునుకు వచ్చిన పంటలు చేతికి దక్క లేదా ని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వం నిబంధనలు ప్రకారం మండల కేంద్రాల్లో పని చేసే వ్యవసాయ శాఖ అధికారులు వ్యవసాయ రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఉంది. ఐరాల మండలంలో వ్యవసాయ అధికారులు ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు.ఎప్పటికైనా సంభందించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి మండల వ్యవసాయ రైతులకు అందుబాటులో ఉండి రైతులకు వ్యవసాయ అధిక దిగుబడి రావడానికి తగిన సలహాలు సూచనలు ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మండలంలోని పలువురు వ్యవసాయ రైతులు కోరుతున్నారు.

## ముంచుకొస్తున్న తుఫాను

**- రైతులకు వ్యవసాయశాఖ సిబ్బందికి సూచనలు**

**భైరెడ్డిపల్లి మేజర్ న్యూస్**

బంగాళా ఖాతంలో ఏర్పడిన వాయుగుండం మెచాంగ్ " తుఫానుగా మారుతున్నందున రైతులు తమ పంటలను కాపాడుకునే విధంగా అప్రమత్తంగా వుండి జాగ్రత్తలు తీసుకోవాలని భైరెడ్డి పల్లి మండల వ్యవసాయాధికారి ణి వి గీతాకుమారి కోరుతున్నారు. ప్రస్తుతం కోతకు సిద్ధంగా వున్న వరి, రాగి ఇతర పంటల పట్ల జాగ్రత్త వహించాలని కోరారు. ప్రస్తుతం మండలంలో వరి 310 ఎకరాలు, రాగి 32 ఎకరాలం కోతకు సిద్ధంగా వుంది. తుఫాను ప్రభావం వలన పొలాల్లో నిలిచే వర్షపు నీటిని బయటకు వదిలేయాలి, వరి, రాగి పంటను కోసి పొలాల్లో వుంటే వెంటనే కట్టలు కట్టి బయటకు 'తరలించి పంట' తడవకుండా చూసుకోవాలి – ఇది వరకు నూర్పిడి చేసి వున్న ధాన్యాన్ని వర్షానికి తడవకుండా టార్పలిన్ సహాయంతో కప్పి పెట్టాలి. తడచిన పైరులో మొలకలు రాకుండా 5%, ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలి. తుఫాను పరి స్థితుల దృష్టిలో వుంచుకుని ఆర్ బి కె సిబ్బంది గ్రామాల్లో, రైతులకు అదు బాటులో ఉండి సకాలంలో రైతులకు అవగాహన కల్పిస్తూ తుఫాను ప్రభావం తగ్గేవరకు సిబ్బంది అందరూ గ్రామాల్లో పర్యటిస్తూ రైతులకు అందుబాటులో ఉండే ఎప్పటికప్పుడు రైతులకు పై సూచనలు అందించాలని ఆదేశించారు. అదేవిధంగా పంటలు పరిస్థితులపై ఎప్పటికప్పుడు పై అధికారులకు సంబంధించిన అందించాలని కోరారు.

## ఓటర్ల జాబితాను పరిశీలించిన పార్టీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి

**శాంతిపురం మేజర్ న్యూస్**

శాంతిపురం మండలంలో పలు ఓటరు పరిశీలనా కేంద్రాలలో మండల పార్టీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి పరిశీలించారు. అదేవిధంగా ఓటర్ జాబితాలో ఉన్న తప్పులను డబుల్ ఎంట్రీలు మరణించిన వారి సంబంధించిన ఓటర్ల వివరాలను వలస వెళ్లిన ఓటర్లు జాబితాలను పరిశీలించారు. మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాంతిపురం మండల రెవెన్యూ అధికారులు సిబ్బంది శాంతిపురం దండి కుప్పం కార్యదర్శి రవి నాయక్వ విఆర్ఓ రామిరెడ్డి అసిస్టెంట్ వెంకటాచలపతి సిబ్బంది వీఆర్వోలు పాల్గొన్నారు.

# గుడిసెలలో నివసిస్తున్న గిరిజనులకు అధికారులు భద్రత కలిపించాలి

**- యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మునిశేఖర్**



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో భారీ వర్షాలకు గ్రామాలకు దూరంగా ఉన్న గిరిజన కాలనీలకు యువనేస్తం వాలంట్రీలు వెల్లడం జరిగిందని యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మునిశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మునిశేఖర్ మాట్లాడుతూ ఏర్పేడు మండలం చిందేపల్లి ఎస్టి కాలనీలో గోడ పడి పిల్లవాడు చనిపోవడం చాలా బాధాకరం అని తెలిపారు. అలాగే కొంత మందికి చెరువు కట్ట కిందన పెద్ద పెద్ద బొందలు పక్కన గుడిసెలు ఉండడం వలన గుడిసెలో ఉన్న వారు ప్రమాదంలో పడే అవకాశాలు ఉన్నాయి. యువ నేస్తం అసోసియేషన్ తరపున మేము చేయు విన్నపం ఏమనగా ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి గుడిసెలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతానికి తరలించి, వీరు నివసించడానికి తగు ఏర్పాట్లు చేసి ఆదుకోవాల్సిందిగా మేము కోరుతున్నాము. అలాగే దాతలు కూడా స్పందించి వారిని ఆదుకోవాల్సిందిగా యువనేస్తం అసోసియేషన్ తరుపున మేము కోరుతున్నామని తెలిపారు.

# మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో చర్చిస్తున్న రాజేష్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసీపీ నేత నూక తోటి రాజేష్ ఆదివారం మంత్రి స్వగృహంలో కలిసి సమస్యలపై చర్చించారు. సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. రాజేష్ వెంట రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ మాధవరావు ఉన్నారు.

# 16మంది భూ పంపిణీకి ఎంపిక

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూ పంపిణీ కార్యక్రమంలో భాగంగా పెద్దపంజాణి మండలంలో 16 మంది లబ్ధిదారులను భూ పంపిణీకి గుర్తించినట్లు ఎంపీపీ రెడ్డెప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ భూములను 20 సంవత్సరాలుకు పైగా సాగు చేసుకుంటున్న రైతుల భూములకు సంబంధించి పూర్తి హక్కులను కల్పి స్తూ భూ పంపిణీ చేసే విధానాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు.ఇందులో భాగంగా పెద్దపంజాణి మండలంలో మొదటి విడతగా 16 మంది లబ్ది దారులను భూ పంపిణీ కార్యక్రమానికి అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. అలాగే విడతల వారీగా సాగు చేసుకుంటున్న రైతుల భూములకు అర్హులందరికీ గుర్తించనున్నట్లు తెలిపారు. పలమనేరు ఎమ్మెల్యే చేతుల మీదుగా రాయలపేటకు చెందిన సర్పంచ్ అరుణమ్మకు భూపంపిణీ పత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేరు ఆర్డీఓ మనోజ్ రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ బాగారెడ్డి, జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, పెద్దారికుంట సర్పంచ్ భాస్కర, సీనియర్ నాయకులు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు, నీవా నది పరివాహక ప్రాంతాల్లో

# ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**- సమస్యాత్మక ప్రాంతాలను పర్యావేక్షించిన కమిషనర్ డా. జె అరుణ పర్యవేక్షణ - అత్యవసర స్పందన బృందాల ఏర్పాటు**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నగరం లోని లోతట్టు, నీవా నది పరివాహక ప్రాంతాల్లో నగరపాలక అధికారులు, యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని నగర కమిషనర్ డా. జె అరుణ ఆదేశించారు. ఆదివారం ఉదయం కమిషనర్ వర్షంలోనే నగరంలోని పలు లోతట్టు, సమస్యాత్మక ప్రాంతాల్లో పర్యటించి క్షేత్రస్థాయి పరిస్థితిని సమీక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రధానంగా నీవా నది పరివాహక ప్రాంతాలైన ఇరువారం, వీరభద్ర కాలనీ, ముత్యాలమ్మ గుడి, రిక్షా కాలనీ, వర్షపు నీటి ప్రవాహాలు అధికంగా ఉండే ఇందిరానగర్, బాబా కాలనీ, శంకరయ్య కుంట, కుమార్ నగర్ కాలనీ



లోతట్టు సమస్య ఆత్మక ప్రాంతాలను పరిశీలిస్తున్న నగర పాలక సంస్థ కమిషనర్ అరుణ

తదితర ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇదే సమయంలో డ్రైనేజీ బ్లాక్ అయ్యేందుకు అవకాశం ఉన్న ఎమ్మెస్సార్ సర్కిల్, పతి జంక్షన్, కట్టమంచి మార్కెట్ యార్డ్, కొంగారెడ్డిపల్లి, ఓటికె రోడ్ తదితర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించి నీరు నిల్వచేరకుండా చూడాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పనులు చేపట్టడానికి వీలుగా అత్యవసర బృందాలను నియమించారు. వీరు వారికి కేటాయించిన ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేయాలన్నారు. అత్యవసర స్పందన బృందాలు 24/7 అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. లోకేష్, డీఈ రమణ, శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, నరసింహ, లోకనాథం, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

# తిరుపతిలో హస్తం శ్రేణులు సంబరాలు

**- ఏపీ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా పార్టీ సత్తా చాటుతాం : నగర అధ్యక్షుడు యర్లపల్లి గోపి**



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** సుదీర్ఘ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ గత పది సంవత్సరాలు పాటు తెలంగాణలో ఊసే లేకుండా పోయింది. ఇటీవల తెలంగాణ పిసిసి సారధిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహంతో అధికారం కోసం కసిగా పనిచేశారు. కష్టం ఫలితంగానే నేడు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయ డంకా మోగించింది. ఈ నేపథ్యంలో తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఆధ్వర్యంలో హస్తం పార్టీ శ్రేణులు తిరుపతి రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద అంబరాన్ని అంటే విధంగా బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు ఆంధ్రప్రదేశ్లో కూడా పునరావృతం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి విజయానికి కృషి చేసిన తెలంగాణ ప్రజలందరికీ, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేయడం శుభ పరిణామం భావిస్తామని, భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఒక బలమైన శక్తిగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎం తేజవతి, గౌడ పేరు చిట్టిబాబు, సుప్రజా, దేవరాజులు, ఎన్ ఎస్ యు ఐ తిరుపతి అధ్యక్షుడు షేక్ జావేద్, లీగల్ సెల్ అధ్యక్షులు రవి, మస్తాన్ భాష, సమీయుల్లా, వెంకటేష్ గౌడ్, శోభ రాణి, నాగరాజు యాదవ్, బుల్లెట్ రమేష్, చంద్ర, కుమార్, రాజా పాల్గొన్నారు.

# గోసాల ఆకస్మికంగా తనిఖీ : అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం గోశాలను ఆకస్మికంగా తనిఖీ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సందర్శించి. అక్కడ గోవులకు అందిస్తున్న ఆహారం, దాణను పరిశీలించడం జరిగింది. సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ గోశాలలో పనిచేస్తున్న పదిమంది సిబ్బంది వర్షం వల్ల ఇబ్బంది రాకపోవడం వల్ల ఉదయం 11:30 వ టైం కూడా అన్ని గోవులకు ఆహారం అందక పోవడం జరిగింది. ఇటువంటి సందర్భంలో తాత్కాలికంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకుని గోవులకు ఆహారానిక ఎటువంటి అసౌకర్యం రాకుండా చూసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా నాలుగు రోజులుగా విపరీత వర్షం కురుస్తున్న సందర్భంగా గోవులకు ఎటువంటి అంటూ వ్యాధులు సోకకుండా శుభ్రతను పాటించాలని సిబ్బందికి తెలియచేశారు. గోశాల ఇంచార్జ్ కృష్ణారెడ్డి, మరియు సురేష్ రెడ్డి గారితో మాట్లాడి ఇంకా మెరుగైన ఆహారం మరియు వైద్య సౌకర్యం అందించాలని తెలియజేశారు. సిబ్బందిని కూడా కొరత రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోశాల సిబ్బంది, దేవస్థానం అధికారులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



గోసాల తనిఖీ చేస్తున్న దేవస్థానం చైర్మన్

# శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో షష్టి పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు షష్టి పూజ నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు, నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.

కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773

ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116